నత్తనడకన నర్సింగ్ కళాశాల పనులు

కొనసాగుతున్న నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు

- అసంపూర్తిగా ఇండోర్ స్టేడియం
- ఆందోళనలో విద్యార్థులు, యువకులు


పూర్తికాని ఇండోర్ స్టేడియం

తాండూరు, ఫిబ్రవరి 22: తాండూరు నియోజకవర్గంలో వివిధ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. హైదరాబాద్ మార్గంలోని మాతా శిశు ఆసుపత్రి సమీపంలో రూ.25 కోట్లతో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల పనులు ఎక్కడికక్కడే ఉన్నాయి. కళాశాల అడ్మిషన్లు ప్రారంభమైనప్పటికీ పనులు మాత్రం నామమాత్రంగానే జరుగుతున్నాయి. ఈ ఏడాది అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే పాఠ్యాంశాల బోధన జరు గుతున్నది. ఇప్పటికీ 30 శాతం పనులు కూడ పూర్తి కాలేదు. దీంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో రూ.25 కోట్లుతో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పట్టుబట్టి నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేశారు. దీంతో సెప్టెంబర్ 27న అప్పటి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు స్థానిక నేతలతో కలిసి నర్సింగ్ కళాశాల పనులను ప్రారంభించారు. ఐదు నెలలు గడిచినా సగం పనులు కూడా కాకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో పాటు సంబంధిత శాఖ అధికారులు నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యతతో వేగంగా పనులు జరిపించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా బషీరాబాద్‌లో ఇంటర్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని కోరుతున్నారు. మరోవైపు యువత, విద్యార్థుల క్రీడల కోసం తాండూరు మండలం అంతారం సమీపంలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులు కూడా ముందుకు సాగడం లేదు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఉన్నా ఇప్పటి వరకు పూర్తి కాలేదు. దీంతో నియోజక వర్గంలోని విద్యార్థులు, యువత ఇండోర్ క్రీడలకు దూరమవుతున్నారు. మరో వైపు నియోజక వర్గం విద్యార్థులకు ఆటపోటీలు నిర్వహించేందుకు మినీ స్టేడియం కూడా అందుబాటులో లేక పోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతోనే పనులు నత్తనడకన కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటికైన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి పనులపై దృష్టి సారించి పూర్తి చేస్తే బాగుంటుందని నియోజకవర్గం ప్రజలు, యువతీయువకులు, విద్యార్థులు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


రాకంచర్లలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, ఫిబ్రవరి 22 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాకంచర్ల, తిర్మలాపూర్ గ్రామాల్లో రూ.15లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం తిర్మలపూర్‌లో యువకులు వ్యాయామం చేసేందుకు ఆర్‌పీ బాస్ జిమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ సతీశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శ్రీదేవిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, జె.రాములు, సొసైటీ డైరెక్టర్ రాము, బాలు, మహేందర్, శంకర్ ఉన్నారు.

ఎల్లమ్మ దేవాలయం చైర్మన్‌గా జయరాములు


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎల్లమ్మ దేవాలయం నూతన పాలక మండలి

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 22 : దుద్యాల మండలం పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం చైర్మన్‌గా ఏదుల జయరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయానికి ఎనిమిది మంది సభ్యులను దేవాదాయ శాఖ నియమించగా సభ్యులు వారిలో జయరాములును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు బ్యాగరి నర్సింహులు, కొండని మునికుమార్, కొత్తూరు రాములు, కోడిగంటి వెంకటయ్య, కుమ్మరి యాదయ్య, ఏదుల నర్సింహులు, సున్నాల లక్ష్మీ గురువారం సాయంత్రం దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ మేనేజరు రాజేందర్‌రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను, కడా ప్రత్యేకాధికారిని ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి పూల మాలలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో దుద్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుటి శేఖర్, రేణుకా ఎల్లమ్మ యువజన సంఘం అధ్యక్షుడు బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆశ్రమంలో జాతర

పెద్దేముల్, ఫిబ్రవరి 22 : మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులోని అనంత బృందావన యోగా ఆశ్రమంలో ఈ నెల 24, 25 తేదీల్లో జాతర నిర్వహిస్తున్నామని అనంత బృందావన ఆశ్రమ అధిపతి అనంతయ్య స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న ధ్వజారోహణం, శనేశ్వర తైలాభిషే కం, అభిషేకంతో పాటు ప్రత్యేక పూజ లు, భక్తులు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 25న పంచముఖ ఆంజనేయ స్వామి, పంచలింగాల అభిషేకం తర్వాత జనగాంలోని శివాలయం నుంచి పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపు, అనంతరం కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం

మర్పల్లి, ఫిబ్రవరి 22 : మండలంలోని సిరిపురం గ్రామ సమీపంలో నిర్మించిన ఆలయంలో శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రెండు రోజుల నుంచి ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజ్య స్వామిజీ వెంకట గిరి స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

530 సర్వేనెంబర్‌లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టరాదు

తుంకులగడ్డలో ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఆనంద్‌రావు

పరిగి, ఫిబ్రవరి 22 : పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డలో గల 530 సర్వే నెంబర్‌లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టరాదని తహసీల్దార్ ఆనంద్‌రావు పేర్కొన్నారు. గురువారం తుంకులగడ్డలో తహసీల్దార్ ఆనంద్‌రావు నేతృత్వంలో నాలుగు ప్రత్యేక బృందాలు 530 సర్వే నెంబర్‌లో ఖాళీ స్థలాలను గుర్తించే పనులు ప్రారంభించారు. 530 సర్వేనెంబర్‌లో ఇచ్చిన ప్లాట్లు సరైనవేనా, ఎవరు ఇచ్చారు, తదితర విషయాలు పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఖాళీ స్థలాల్లో ఎట్టి పరిస్థితులలో నిర్మాణాలు చేపట్టరాదన్నారు. ఎవరైనా నిర్మాణాలు చేపడితే నష్టపోతారన్నారు. అందువల్ల ఏ ఒక్కరు కొత్తగా నిర్మాణాలు చేపట్టరాదని తహసీల్దార్ చెప్పారు.

విద్యార్థులు ఉపాధ్యాయులుగా..

స్వయంపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు

కొడంగల్, ఫిబ్రవరి 22 : విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులు చక్కగా పాఠాలను బోధించి ఉపాధ్యాయులు ప్రశంసలను అందుకున్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాడ్‌లపై అవగాహన


ఈవీఎం, వీవీ ప్యాడ్‌లపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, ఫిబ్రవరి 22: ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే ఈవీఎం, వీవీ ప్యాడ్‌లపై ఓటర్లకు అవగాహన ఉండాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఈవీఎం, వీవీ ప్యాడ్‌లపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం, వీవీ ప్యాడ్‌లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఓటరుకు వీటిపై అవగాహన అవసరమన్నారు. ఈవీఎంలో ఓటు వేసిన తర్వాత తప్పకుండా వీవీ ప్యాడ్‌ను ఒకసారి చూసి నిర్ధారించుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు ఓటర్లు పాల్గొన్నారు.

కొబ్బరికాయల విక్రయానికి వేలం పాట

వేలం పాట నిర్వహిస్తున్న ఈవో సుధాకర్, చైర్మన్ నర్సమ్మరాములు

కులకచర్ల, ఫిబ్రవరి 22 : బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కొబ్బరికాయల విక్రయానికి గురువారం వేలం పాట నిర్వహించినట్లు దేవాలయ కార్య నిర్వాహణాధికారి సుధాకర్, చైర్మన్ నర్సమ్మ రాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం చిన్నజాతర, ఉగాది బ్రహ్మోత్సవాలకు తప్ప మిగతా రోజుల్లో కొబ్బరికాయలను విక్రయించుకునేందుకు వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు. దీనిలో కులకచర్ల గ్రామానికి చెందిన శివప్రసాద్ రూ. 5,51,000లకు ఈ అవకాశాన్ని దక్కించు కున్నారని తెలిపారు. అలాగే తలనీలాలకు అంగులూరు పోలేరు రూ. 2,67,000లకు వేలం పాటను దక్కించుకున్నారు. పెద్ద జాతరలకు సరియైన వేలం పాట రానందున మరొక వారం వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు మధుబాబు, దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మగ్గంవర్క్‌లో ఉచిత శిక్షణ

వికారాబాద్, ఫిబ్రవరి 22 : బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మద్గుల్ చిట్టెంపల్లిలో జర్దోసి మగ్గం అల్లికలు నేర్పిస్తున్నట్లు ఆ సంస్థ కోఆర్డినేటర్ బి సత్తయ్య గురువారం తెలిపారు. ఈ నెల 28 వరకు, ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొంటున్న 35 మందికి ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్ ఇస్తున్నట్లు తెలిపారు. గుడుపల్లి, ధ్యాచారం, మద్గుల్‌చిట్టంపల్లి, ఐనాపూర్ గ్రామాలకు చెందిన మహిళలు హాజరు అవుతున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణలో మహిళలు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 22: దుద్యాల మండలంలోని చిల్‌ముల్‌మైలారంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో గురువారం నెహ్రూ చౌహాన్ నేతృత్వంలోని ఉపాధ్యాయుల బృందం పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. విద్యార్థుల ప్రాజెక్టుల పనులు, చేతి రాతలకు ఉపాధ్యాయులు కేటాయించిన ఇంటర్నల్ మార్కులు సక్రమంగానే ఉన్నాయా లేదా అనే విషయాలను ఉపాధ్యాయులు పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోరింగ్‌లకు మరమ్మతులు

బషీరాబాద్, ఫిబ్రవరి 22 : మండల పరిధిలోని బాద్లాపూర్, దామర్‌చేడ్ గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడిని గురువారం అధికారులు తీర్చారు. గ్రామాల్లో ఉన్న చేతి పంపులు మరమ్మతులకు గురి కావడంతో గత కొన్ని రోజులుగా నీటి ఎద్దడి నెలకొనడంతో, సదరు గ్రామాల ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో అధికారులు గ్రామాలను సందర్శించి స్థానికుల సహాయంతో చేతి పంపులకు మరమ్మతులు చేయడంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న తాగునీటి ఎద్దడి తీరిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

కులకచర్ల, ఫిబ్రవరి 22 : మండల పరిధిలోని తుపాకుల తండాలో గురువారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ నాయక్, గోపాల్, రవి, నర్సింహులు, చందు, లక్ష్మణ్‌నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

తాండూరు రూరల్, ఫిబ్రవరి 22 : మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గురువారం శివ పార్వతుల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త కుర్వ కిష్టప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలతో స్వామి వారి పలకీసేవను నిర్వహించారు. ఆలయంలో కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు తాండూరు, యాలాల మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఉపసర్పంచ్ హన్మంతు నిర్వహణ ఏర్పాట్లు చూశారు

రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా గంటి సురేశ్ ఎన్నిక

కొడంగల్, ఫిబ్రవరి 22: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా గంటి సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. గురువారం పట్టణంలో సురేశ్‌ను సన్మానించారు. రైతు సంఘంలో పట్టణ వాసికి స్థానం లభించడం సంతో షం గా ఉందన్నారు. కార్యక్రమంలో షాకీర్, మున్న పటేల్, చిన్న, చారి, రవినాయక్, రమేశ్ నా యక్, హరి నాయక్, బాబు నాయక్ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

దుండిగల్, ఫిబ్రవరి 22 : గండిమైసమ్మ – దుండిగల్ దుండిగల్ మండలం, దుండిగల్ విలేజ్‌లోని చిన్నదామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం అధికారులు తొలగించారు. ఆక్రమణల తొలగింపులో మండల తాసీల్దార్ మతిన్, దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణరావుతో పాటు పోలీసులు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. కాగా, నిర్మాణాల తొలగింపులో పలు షెడ్లను అధికారులు తొలగించగా.. మరి కొన్నింటిని నిర్మాణదారులే స్వచ్ఛందంగా తొలగించుకున్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, ఫిబ్రవరి 22 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా నియోజకవర్గం పరిధిలోని తమ ఇండ్లల్లో జరిగే శుభకార్యాలకు హాజరు కావాలని పలువురు నేతలు, ప్రజలు ఎమ్మెల్సీకి శుభలేఖలు అందించారు.

యాలాల, ఫిబ్రవరి 22: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర పైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా రాజయ్య, సభ్యులుగా రమేశ్ మహారాజ్, సుధీర్ రెడ్డి, నెహ్రూ నాయక్ మలోత్‌ను నియమించింది. తాండూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేశ్ మహారాజ్‌కు తగిన గౌరవం దక్కిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలసి శుభాభినందనలు తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా కోఆప్షన్ అధ్యక్షుడు అక్బర్‌బాబా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి

యాలాల, ఫిబ్రవరి 22: ధ్యానం చేస్తే విద్యార్థులకు ఏకాగ్రత పెరగడంతో పాటు, పెద్దవారికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ముద్దాయిపేట, అచ్చుతాపూర్, పగిడ్యాల, బాగాయిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు, విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధ్యానంతో విద్యార్థులకు బుద్ధి కుశలతతో పాటు ఏకాగ్రత పెంపొందుతుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT; AT: CHEVELLA
O.S.NO. 31 OF 2021
BETWEEN:
Smt. G.Chandrakala ...Plaintiff
AND
N.Anasuja & 2 Others ...Defendants
To,
1. Smt. N.Madhavi, D/o. Late Anjaneyulu Goud, Aged about 38 years, Occ: House wife, R/o. H.No. 4-1, Bhulkapur Village, Shankarpally Mandal, Rangareddy Dist, 501203 (Defendant No.2).
2. Smt N.Shravanthi, D/o. Late Anjaneyulu Goud, Aged about 34 years, Occ: House wife, R/o. H.No. 4-1, Bhulkapur Village, Shankarpally Mandal, Rangareddy Dist, 501203 (Defendant No.3).
NOTICE
Please take notice that the Plaintiff above named have filed the suit for declaration and grant of perpetual injunction and seeking relief of declare the Plaintiff as absolute owner and possessor of the Suit Schedule property etc., and the above suit stand posted on 2nd day of April, 2024, before the Hon'ble Court for your appearance, for that reason, therefore you are hereby informed to file your objection(s), if any, either in person or through your counsel duly instructed otherwise the above matter will be decided according to Law.
//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- Vettem Sai Krishna, K.Mahendar, Advocates
Flat No. 406, Yashodamma Residency, Road No.2, Rajalaxmi Colony, Nagole, Hyderabad-68
Mobile: 8096234234
Email:krishna.mballb@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★I, BAKKANNA V S/o VASTRALA BALAIAH, R/o R/o 2-75, Yellur, Kollapur, Mahabubnagar Dist, Changed My Name As **VASTRALA BAKKANNA.** NT-MBNR
★I, V. NARAMMA W/o VASTRALA BAKKANNA, R/o 2-75, Yellur, Kollapur, Mahabubnagar Dist, Changed My Name As **VASTRALA NARAMMA.** NT-MBNR
★I, VAISHNAVI D/o KRISHNAIAH VASTRALA, R/o 2-45, Duwaraka Nagar, Sri Sapthagiri Enclave, Amma Nilayam, Badangpet, KV. Rangareddy Dist, Changed My Name As **VASTRALA VAISHNAVI.** NT-MBNR
★I, V. JAGADEESHWAR S/o KRISHNAIAH VASTRALA, R/o 2-45, Duwaraka Nagar, Sri Sapthagiri Enclave, Amma Nilayam, Badangpet, KV. Rangareddy Dist, Changed My Name As **VASTRALA JAGADEESHWAR.** NT-MBNR
★I, LAXMI W/o KRISHNAIAH VASTRALA , R/o 2-45, Duwaraka Nagar, Sri Sapthagiri Enclave, Amma Nilayam, Badangpet, KV. Rangareddy Dist, Changed My Name As **VASTRALA LAXMI.** & Date of Birth is 01-01-1989 NT-MBNR
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962